కాసులు కురిపిస్తున్న "కొత్త కనెక్షన్లు"

-డిటిఆర్,ప్యానల్ బోర్డులకు అధిక మొత్తంలో వసూళ్లు
-విద్యుత్‌శాఖలో జోరుగా సాగుతున్న అవినీతి దందా
-చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు
-అడిగినంత చెల్లించలేక వినియోగదారుల గగ్గోలు



హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: కొత్తవిద్యుత్ కనెక్షన్లు, లైన్లు అపార్టుమెంట్లకు ప్యానల్‌బోర్డులు,డీటీఆర్‌ల మంజూరు విద్యుత్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తుంది. గ్రేటర్ పరిధిలో కొత్త వెంచర్లు,బహుళ అంతస్తుల నిర్మాణాలు, వాణిజ్య సముదాయాలు, అధికంగా ఉన్న కొండాపూర్, గచ్చిబౌలి, మియాపూర్, కూకట్‌పల్లి ,మేడ్చల్ డివిజన్లలో కొత్తకనెక్షన్లకు అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. శివారు ప్రాంతాల్లోని ఆయా డివిజన్‌ల పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందు కోవడం, రోజుకో కొత్తవెంచర్ వెలుస్తుండటం, గేటెడ్ కమ్యూనిటీ హాల్స్, విలాసవంతమైన విల్లాలు బహుళ అంతస్థుల భవనాలు, వ్యాపార సముదాయాలు వెలుస్తుండటం ఇక్కడి అధికారులకు కాసుల వర్షం కురుస్తుంది. కొత్తలైన్లకు సంబంధించిన సర్వీస్ ఎస్టిమేషన్ మొదలుకొని బహుళ అంతస్తులు ప్యానల్ బోర్డులు,డీటీఆర్‌మీటర్లు జారీ వరకు ఇలా ప్రతి పనిలోనూ ఇంజనీర్లు చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. కొద్దిరోజులక్రితం నగర శివారులోని ఓసర్కిల్ పరిధిలో ఓఅధికారి ఓబహుళ అతస్తుల భవనానికి డీటీఆర్ సహా ఆరు మీటర్లు,ప్యానల్ బోర్డు మంజూరుకు రూ. 2 లక్షలు డిమాండ్ చేశారు. వినియోగదారుడి నుండి రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరకడమే ఇందుకు నిదర్శనం. అలాగే కొండాపూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వివాదాలు ఉన్నాయి. ఇక్కడ చేపట్టే కొత్త నిర్మాణాలకు ఎలాంటి కనెక్షన్లు మంజూరు చేయకూడదని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. కానీ క్షేత్ర స్థాయిలో అధికారులు ఇవేవీ పట్టించుకోవడం లేదు. అడిగినంత ముట్టచెప్పితే చాలు మీటర్లే కాదు ఏకంగా డిస్ట్రీ బ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు,ప్యానల్ బోర్డులు మంజూరు చేస్తున్నారు. ఒక్కో కనెక్షన్‌కు బహుళ అంతస్థుల నిర్మాణాన్ని బట్టి ధరలు నిర్ణయించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదేమంటే పోస్టింగ్ కోసం తాము కూడా భారీగా చెల్లించాల్సి వచ్చిందని పెట్టిన ఖర్చులు తిరిగి సంపాదించుకోవాలంటే అడిగినంత ఇవ్వక తప్పదని స్వయంగా ఇంజనీర్లే స్పష్టచేయడం విశేషం.విద్యుత్ శాఖలో అవినీతిని రూపుమాపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇంజనీర్లు వేతనాలను భారీగా పెంచింది. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఏఈ ద్యోగికి ఇవ్వనంత విద్యుత్ ఉద్యోగులకు చెల్లిస్తుంది. రూ.లక్షల్లో వేతనం వస్తున్నా అవి చాలవంటూ ఇంజనీర్లు అక్రమ సంపాదనకు అడ్డదారులు తొక్కుతున్నారు. కేవలం కొత్తకనెక్షన్లు మంజూరు లోనే కాదు వర్క్ ఎస్టిమేషన్,టెండర్ల కేటాయింపులోనూ భారీగా చేతివాటం ప్రదర్శిస్తున్నారు. బందువులు, ఇతరులను బినామీలుగ పెట్టుకుని కాంట్రాక్ట్ వర్క్‌లు దక్కించుకుంటున్నారు. ఇదే అశంపై ఇటీవల పలువురు కాంట్రాక్టర్లు ఆందోళనకు కూడా దిగారు.అక్రమ వసూళ్లపై వినియోగదారులు ఏసిబిని ఆశ్రయిస్తున్నా కొందరు అధికారుల్లో మార్పురావ డంలేదని పలువురు వినియోగదారులు పేర్కొంటున్నారు.

ఎస్సీ ,ఎస్టీ కేసులను వేగవంతంగా పరిష్కారించాలి

-అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీగణేష్, ముకుందరెడ్డి తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టి పిఓఏ అక్ట్ క్రింద నమోదైన అట్రాసిటీ కేసులను వేగవంతంగా పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ జి ముకుంద రెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశంలో వారు పాల్గొని ఎస్సీ,ఎస్టి,పిఓఏ యాక్ట్ కింద నమోదైన కేసులపై కమిటీ సభ్యులతో సమీక్షించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ పిఓఏ అక్ట్ కింద నమోదైన కేసులను వేగవంతంగా పరిష్కారం చేయాలని సూచించారు. జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన పలు అంశాలు, బాధితులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. కమిటీ సభ్యులు సూచించిన ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. దాడుల గురైన బాధితులు ధైర్యం చేసి కేసు నమోదు చేయడమే కష్టంగా ఉంటుందని అలాంటి సమయంలో వారిని ఇబ్బంది పెట్టకుండా వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఆలస్యమైతే నిందితులు బాధితులను భయపెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. అట్రాసిటీ కేసులకు సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలు వారం రోజులలోగా మంజూరు చేయాలని ఆదేశించారు. అట్రాసిటీ కేసులు త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి చాడిషెడ్ దాఖలు చేసి బాధితులకు త్వరగా న్యాయం అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బి. రాంప్రసాద్, ఇటిక గోపి, డి సుదర్శన్ బాబు, పులి కల్పన, బి వెంకటేశ్వరరావు, అడిషనల్ డీసీ పీ మనోహర్, సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆర్ కోట జి, ఆర్డీవోలు సాయిరాం, రామకృష్ణ, ఏసీపీలు, వివిధ శాఖల అధికారులు, భాదితులు పాల్గొన్నారు.

మెట్రోలో సందడి చేసిన హీరో కిచ్చా సుదీప్

హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఈగ సినిమా విలన్, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ హైదరాబాద్ మెట్రోలో ప్రయాణించారు. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ కోసం ఆయన హైదరాబాద్ చేరుకున్నారు. ఈ మేరకు తన టీమ్‌తో కలిసి బుధవారం సాయంత్రం ఉప్పల్ స్టేడియంకు మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, మెట్రో సిబ్బంది ఆయనతో ఫొటోలు దిగారు. సామాన్యులతో కలిసి ఆయన మెట్రోలో ఇలా సాధారణంగా ప్రయాణించడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 11 సీజన్లుగా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ జరుగుతూ వస్తుంది. కర్ణాటక బుల్డోజర్స్ టీమ్‌కు కిచ్చా సుదీప్ కెప్టెన్‌గా ఉన్నారు. ఫిబ్రవరి 14వ తేదీన ఉప్పల్ స్టేడియంలో కర్ణాటక టీమ్ చెన్నై రైనోస్‌తో తలపడనుంది.ఫిబ్రవరి 15న తెలుగు వారియర్స్, చెన్నై రైనోస్ మధ్య మ్యాచ్ జరగనుంది.ఈరెండు మ్యాచ్‌లకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-1 లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్దనున్న 3000 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌కు, 900 ఎంఎం డయా వాల్వులు (బిఎఫ్ అండ్ ఎన్ఆర్‌వి) అమర్చనున్నారు. ఈ పనులు 17వ తేది సోమవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు 18వ తేది మంగళవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో ఈ 24 గంటలు పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. అంతరాయం కలిగే ప్రాంతాలు 1. ఓ అండ్ ఎం డివిజన్ 6 - ఎస్.ఆర్.నగర్, సనత్ నగర్, బోరబండ, ఎస్పీఆర్ హిల్స్, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, వెంగళ్ రావు నగర్, ఎల్లారెడ్డిగూడ, సోమాజిగూడ, ఫతేనగర్. 2. ఓ అండ్ ఎం డివిజన్-9 - కూకట్ పల్లి, భాగ్యనగర్, వివేకానంద నగర్, ఎల్లమ్మబండ, మూసాపేట్, భరత్ నగర్, మోతీ నగర్, గాయత్రినగర్, బాబా నగర్, కేపీహెచ్ బీ, బాలాజీ నగర్, హస్మత్ పేట్. 3. ఓ అండ్ ఎం డివిజన్-12 - చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్ నగర్, గాజుల రామారం, సూరారం, ఆదర్శ్ నగర్, భగత్ సింగ్ నగర్, జగద్గిరిగుట్ట, ఉషోదయ. 4. ఓ అండ్ ఎం డివిజన్ 13 - అల్వాల్, ఫాదర్ బాలయ్య నగర్, వెంకటాపురం, మచ్చబొల్లారం. డిఫెన్స్ కాలనీ, వాజ్ పేయ్ నగర్, యాప్రాల్, చాణిక్యపురి, గౌతమ్ నగర్, సాయినాథపురం. 5. ఓ అండ్ ఎం డివిజన్ 14 - చెర్లపల్లి, సాయిబాబా నగర్, రాధికా. 6. ఓ అండ్ ఎం డివిజన్ -15 - కొండాపూర్, డోయెన్స్, మాదాపూర్ (కొన్ని ప్రాంతాలు). 7. ఓ అండ్ ఎం డివిజన్17 : హఫీజ్ పేట్, మియాపూర్. 8. ఓ అండ్ ఎం డివిజన్ -21 - కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, జవహర్ నగర్, దమ్మాయిగూడ, నాగారం. 9. ఓ అండ్ ఎం డివిజన్-22 - నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్, గండి మైసమ్మ, తెల్లాపూర్, బొల్లారం. 10. ట్రాన్స్ మిషన్ డివిజన్-4 - ఎంఈఎస్, త్రిశూల్ లైన్స్, గన్ రాక్, హకీంపేట్ ఎయిర్ ఫోర్స్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, బిబినగర్ ఎయిమ్స్. 11. ఆర్ డబ్ల్యూఎస్ ఆఫ్ టేక్స్ ప్రాంతాలు : ప్రజ్ఞాపూర్ (గజ్వేల్), ఆలేర్ (భువనగిరి), ఘన్ పూర్ (మేడ్చల్/ శామీర్ పేట్). ఈ నేపథ్యంలో అంతరాయం ఏర్పడే ప్రాంతాల ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోగలరని కోరడమైనది.

సర్వేను సరిగ్గా చేయడం చేతకాని ప్రభుత్వం మంచి పాలన ఎలా అందిస్తుంది

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

జీడిమెట్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నిపుణుల మాటలను పెడచెవిన పెట్టి, రూ. 200 కోట్ల రూపాయలతో చేపట్టిన కులగణన సర్వేతో రెండు కోట్ల మంది బడుగు బలహీన వర్గాలను అవమానించారని, భట్టి మాటలతో ప్రభుత్వ వైఫల్యం తేట తెల్లమయ్యిందని, ఒక సర్వేను సరిగ్గా చేయడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన ఎలా అందిస్తుందని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ప్రశ్నించారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ అసెంబ్లీ విప్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలను అణిచివేయాలని చూస్తే ప్రజల తరుపున బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని వదిలి పెట్టె ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుల గణనపై తమ వైఫల్యాన్ని ఒప్పుకున్నారని, రేవంత్ సర్కార్ ఏదీ చేసినా తిరోగమనమేనని, అన్నింటా ఈ ప్రభుత్వం అభాసు పాలవుతోందని అన్నారు. బీఆర్ఎస్ సహా బీసీ సంఘాలన్నీ రీ సర్వేకు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. కులాల జనాభాను కుట్ర పూరితంగా తక్కువ చేసి చూపించారని, కూడికలు తీసివేతలతో సర్వేను కుట్ర పూరితంగా మార్చారన్నారు. ప్రజల నుంచి వస్తున్న రీ సర్వే డిమాండ్ వేరు, ఇపుడు ప్రభుత్వం చెబుతున్నది వేరు అని తెలిపారు.

మీసేవా సెంటర్‌ను తహసీల్దార్ తనిఖీ

కంటోన్మెంట్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

మారేడ్‌పల్లి మండలం పరిధిలోని అడ్డగుట్ట తుకారాంగేట్ పరిధిలోని 3 మీసేవా సెంటర్లను మారేడుపల్లి తాసిల్దార్ భీమయ్యగౌడ్ తనిఖీ చేశారు. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారా లేదా అని దరఖాస్తుదారులను అడిగి తెలుసుకున్నారు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారుల నుంచి 45 రూపాయలు మాత్రమే రుసుము చెల్లించాలని సూచించారు

బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు రాజ్యంగ బద్ధంగా కల్పించాలి

-18న జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌ల ముట్టడి,రాస్తారోకోలు

సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

పంచాయితీరాజ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్‌లు కాకుండా రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్‌లు ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు వంటి వఆందోళనలు చేపడుతున్నామని 14 బిసి సంఘాల ప్రకటించాయి. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 14 బిసి సంఘాలు రాష్ట్ర నిరుద్యోగ బిసి ఛైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైనాయి. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 18వ తేదీన బిసిలు 33 జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తారని చెప్పారు. ఒక్క కాంగ్రెస్ పార్టీ తరపునే కాకుండా అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, అన్ని పార్టీల అంగీకరంతో చట్ట ప్రకారంగా రిజర్వేషన్‌లు కల్పించాలని, అప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్‌లు పెంచకుండా ప్రభుత్వం తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నదన్నానరు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రిజర్వేషన్‌లు పెంచి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, నాయకులు జి.మల్లేష్, సుధాకర్, రాజ్‌కుమార్, మట్ట జయంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

సెల్‌ఫోన్ డ్రైవింగ్..పొంచివున్న ప్రమాదాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రయ్యిమంటూ దూసుకెళుతున్న బైక్ వీరులు వేగంగా వెళుతున్న కారు డ్రైవర్లు గమ్యస్థానాల వైపే వెళ్తున్నా రహదారులోన్ల ఒకవైపే చూస్తున్నారు. ప్రయాణంలో సెల్‌ఫోన్లను వదలడం లేదు. మెడను ఒకవైపు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వెళుతున్నారు. కారు డ్రైవర్‌లు కూడా డ్యాష్ బోర్డుకు సెల్‌ఫోన్‌ను అనుసంధానం చేసి మాట్లాడుకుంటూ వేగంగా వాహనాలు నడుపుతున్నారు. ట్రాఫిక్ పెరిగినప్పుడు పక్కన వెనుక వైపు వాహనాలు వస్తున్నప్పుడు గమనించకుండా ప్రమాదాలు చేస్తున్నారని రవాణాశాఖ అధికారులు విశ్లేషిస్తున్నారు. రహదారి భద్రతో భాగంగా నగరంలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో వాహనదారులను పోలీసులు పరిశీలించారు. ద్విచక్ర వాహనదారుల్లో 90శాతం మంది శిరస్త్రాణంలో సెల్‌ఫోన్ ఉంచుకొని ఒకచేతితో హ్యాండిల్ పట్టుకొని మాట్లాడుకుంటూ వెళ్తున్నారని గుర్తించారు. వీటిపై ట్రాఫిక్ పోలీసులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.

వాహనాలు నిడిపేటప్పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడటం చాలా ప్రమాదకరమని వాహనదారుల డ్రైవింగ్ తీరుతెన్నులను గమనించిన రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు. బైక్‌లపై వెళ్ళే వారు. ఫోన్ రాగానే ముందూ వెనకా చూసుకోకుండా మాట్లాడుతున్నారని గుర్తించారు. కొందరు ఒక్కసారిగా వాహనం ఆపడంతో వెనుక వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి. ఇలా ఫోన్‌లు మాట్లాడుతూ బైక్‌లపై వెళ్తున్న వారు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఎస్సార్‌నగర్, పంజాగుట్ట ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తున్నారు.

నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో కొద్ది నెలల నుంచి మైనర్‌లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలు చేస్తున్నారు. మైనర్‌లతో జరిగిన ప్రమాదాల వివరాలను సేకరించడంతో పాటు పోలీసులు తెలిపిన సమాచార ఆధారంగా మైనర్‌లకు వాహనాలు ఇచ్చిన వారి డ్రైవిగ్ లైసెన్స్‌లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నారు.సెల్‌ఫోన్లతో మాట్లాడుతూ వాహనాన్ని నడపడం నేరమంటూ వాహనదారులకు పోలీసులు ఇప్పటికే అవగాహన కల్పిస్తుండగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని రవాణాశాఖ అధికారులు నిర్ణయించారు. స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రముఖులను ఆహ్వానించాలని అనుకుంటున్నారు.

సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ చిక్కిన వారితో ఈ సదస్సులో మాట్లాడించనున్నారు. సెల్‌ఫోన్‌తో మాట్లాడితే ఎలాటి దుష్పరిణామాలను ఎదుర్కొవాల్సి వస్తుంది తలను సురక్షితంగా ఎలా కాపాడుకోవాలన్న అంశాలే కీలమక మని వివరించనున్నారు. యువత ప్రచారంలో భాగస్వాములు అయ్యేలా చేయనున్నారు.

అక్రమ హోర్డింగ్‌లపై హైడ్రా కొరడా

-అనుమతిలేని 53 హోర్డింగుల తొలగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: అనుమతిలేని హోర్డింగ్‌లపై హైడ్రా కొరడా ఝుళిపిస్తుంది. ఈమేరకు గురువారం నగర శివారు మున్సిపాలిటీల్లో అనుమతి లేని హోర్డింగ్‌ల తొలగింపు కార్యక్రమం చేపట్టింది. స్థానిక మున్సిపాలిటీ అధికారులతో కలిసి గురువారం వరకూ 53 హోర్డింగుల తొలగించింది. యూనిపోల్స్ 35, యూని స్ట్రక్చర్స్ 04, ఇంటి పై కప్పులపైన పెట్టిన హోర్డింగ్స్ 14, శంషాబాద్, కొత్వాల్ గూడ, నార్సింగి, తొండుపల్లి, గొల్లపల్లి రోడ్డు, తెల్లాపూర్ ప్రాంతాల్లో రహదారులకు ఇరువైపులా ఉన్న వాటిని హైడ్రా తొలగించింది. అయితే గురువారం యాడ్ ఏజెన్సీ ప్రతినిధులు కమిషనర్ రంగనాథ్‌ని కలవగా అనుమతులున్న వాటిని తొలగించమని అనుమతులు లేని ప్రకటనల హోర్డింగ్‌లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అనుమతులు లేనివాటిని తొలగించేందుకు వారం, 10 రోజులు సమయం కావాలని ప్రతినిధులు కోరగా.. గతంలో సమయం ఇచ్చామని మీరు ముందుకు రాకపోవడంతోనే హైడ్రా తొలగింపులు చేపట్టిందని కమిషనర్ స్పష్టం చేశారు.

శ్రీ మహదేవ్ మందిరంలో వైభవంగా మహా శివరాత్రి మహోత్సవాలు

చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం చిత్రం

చార్మినార్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

మహాదేవ్ మందిరంలోని స్ఫటిక శివలింగం

చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో శ్రీ మహా శివరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని మందిరం కమిటి కన్వీనర్ అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు .చార్మినార్ సమీపంలో ఉన్న శ్రీ మహదేవ్ మందిరం చాలా పురాతనమైన దేవాలయం.నిత్యంఈ మందిరంలో వందలాది మంది భక్తులు శ్రీ పరమ శివునికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహిస్తుంటారు.ప్రతీ ఏడాది చార్మి నార్ శ్రీ మహదేవ్ మందిరంలో శ్రీ శివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.శివరాత్రి సమీపిస్తుండటంతో మందిరం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు.శ్రీ మహా శివరాత్రి పర్వదినం సందర్భం గా మహదేవ్ మందిరంలో భక్తులకు రుద్రాక్షలను పంపిణీ చేయనున్నామని, శివరాత్రి రోజున రుద్రాభిషేకం,మహా హారతి,రాత్రి 8.30 గంటలకు భజన సంధ్య కార్యక్రమాలు జరుగుతాయని అజయ్ కుమార్ తెలియజేశారు. కాగా కిషన్‌బాగ్‌లోని శ్రీ కాశీ బుగ్గ శివాలయం,పురానాపూల్ శివాలయం, చార్‌కమాన్ శివాలయం,దూద్‌బౌలిలోని శివాలయం, శివగంగానగర్‌లోని శ్రీ లక్ష్మణేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శివరాత్రి మహోత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించనున్నారు.పాతబస్తీలోని శివాలయాలలో మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలి

సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలను వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించి తెలంగాణ వాదులనే గెలిపించాలని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు అధ్యక్షతన కార్యవర్గం సమావేశమైంది. కాంగ్రెస్, బిజెపిలు కల్లబోల్లి మాయ మాటలు చెప్పి ప్రజలను దోచుకుంటున్నాయని, ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని, తెలంగాణ వాదులను మాత్రమే గెలిపంచాలని కార్యవర్గం తీర్మానించింది. ఈ సందర్భంగా ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినినాయుడు జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

రోడ్డు భద్రతా అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

-డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ

రోడ్డు భద్రతా ర్యాలీ నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: రోడ్డు భద్రతా అంశాలపై ప్రతి ఒక్కరిపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ విష్ణుప్రియ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థ, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ, త్రి విద్యార్థులు, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విష్ణుప్రియ, కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి వేగం వద్దు ప్రాణం ముద్దు, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షించుకోవడం అనే నినాదంతో కళాశాల ఆవరణ నుంచి బయలుదేరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బండ్ల శ్రీధర్, శ్రీమతి వరలక్ష్మి విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కలిగించుటకు ఈ ర్యాలీ ఎంతో దోహదపడుతుందన్నారు. స్వప్న నూనె, వి. కుమార స్వామి, ప్రోగ్రాం ఆఫీసర్, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

బిసి రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

-చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ రమణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు రిజర్వేషన్ లు 42 శాతం ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.వి.రమణ హర్షం వ్యక్తం చేశారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుండి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరూ వారి సమాచారం ఇవ్వాలని, మార్చిలో జరగబోయే అసెంబ్లీ సమావేశంలో 42 శాతం ఇవ్వాలని తీర్మానం పెడతామని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తామని చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని అన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలని, సర్వే అయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు మరియు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి పై సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. యం.వి.రమణ, రాష్ట్ర కన్వీనర్,

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ర్యాలీ

విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని ప్రారంభిస్తున్న కళాశాల నిర్వాహకులు

చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త: జాతీయ రోడ్డు భద్రతా మాసంలో భాగంగా గురువారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లా కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ త్రీ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల డైరెక్టర్ డా విష్ణు ప్రియా, లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సృజన ప్రారంభించారు. జీబ్రా క్రాసింగ్ సిగ్నల్స్ పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లను ఉపయోగించకూడదని, హెల్మెట్‌లను ధరించి వాహనాలను నడపాలని, సీటు బెల్టును విధిగా ధరించడంతో పాటు మత్తుపానీయాలను సేవించి వాహనాలను నడపరాదన్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ల ప్రాముఖ్యతను వివరించారు. వేగం వద్దురా ప్రాణం ముద్దురా హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షించుకోవడం అనే నినాదం లో కళాశాల పాగ్రాణం మారుమోగిపోతుంది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కులగణన రీసర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలి

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ముషీరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కులగణన రీసర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా సూచించారు. గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే విఫలం కావటంతో, ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకతకు తలొగ్గి కులగణన రీసర్వే చేపడతామని ప్రకటించటం, ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టిన ఎమ్మినరేటర్లు సరిగా లేక పోవటం వల్ల తప్పులు దొర్లాయని పేర్కొనటంతో ప్రభుత్వం తన తప్పును పరోక్షంగా ఒప్పుకున్నట్లు అయిందని గుర్తు చేశారు. గత కులగణన సర్వేలో జరిగిన తప్పులు మళ్లీ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సర్వేలో కుల సంఘాలకు, ప్రజా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. రీసర్వే నిర్ణీత గడువు పెట్టి స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే రీసర్వే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ముస్లిం బీసీలు, క్రిస్టియన్ బీసీలు, హిందూ బీసీలు అంటూ విడదీసి కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కులగణన సర్వే ఖచ్చితమైనదని కాలం చెల్లిన కమ్యూనిస్టులు ఆనాడు కితాబిచ్చారని, ఈరోజు కులగణనలో తప్పులు దొర్లాయని ఒప్పుకుని, ప్రభుత్వమే రీసర్వే చేపడుతోందని, దీనిపై కమ్యూనిస్టుల వైఖరి తెలియచేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

విదేశీయుల పట్ల ట్రంప్ చర్యలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: అమెరికాలోని విదేశీయుల పట్ల ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వ చర్యలు అవమానీయం, వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఐపోస్) తీవ్రంగా అగ్రహం వ్యక్తం చేసింది. విదేశీయులు అమెరికాలో అక్రమంగా ఉంటూ పార్ట్‌టైం ఉద్యోగం చేస్తున్నారని, వారి చేతులు, కాళ్లకు సంకేళ్లు వేసి సైనిక విమానంలో అవమానకర పద్ధతిలో వారి దేశాలకు తిరిగి పంపించడాన్ని సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అమెరికా తీరును నిరసిస్తూ గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌పీస్ అవార్డు గ్రహీత, కె.యాదవరెడ్డి, ఐపోస్ జాతీయ అధ్యక్ష వర్గ సభ్యుడు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వర్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు బోమ్మగాని ప్రభాకర్ తదతరులు పాల్గొని మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి అంతర్జాతీయ

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న కె.యాదవ్‌రెడ్డి, దిడ్డి సుధాకర్ తదితరులు

సమాజంలో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ తన సామ్రాజ్యవాద పెత్తందారి విధానాలతోపాటు విదేశీయుల పట్ల అవమానకర పద్ధతుల్లో వ్యవహరిస్తున్న తీరును మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలోఉమామహేశ్, జె.కె.శ్రీనివాస్, పోలగాని రవికిరణ్, కిరణ్, హసన్, నరేంద్రప్రసాద్, రజాక్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే పేరుతో బిసిలను మరో సారి మోసగించొద్దు

-పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్వహించాలి : కొండా దేవయ్య పటేల్

హైదరాబాద్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: సర్వే పేరుతో మరో సారి బీసీలను మోసంగించాలని చూస్తే సహించమని, పూర్తి స్థాయిలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలని బీసీ సాధికారత సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే బీసీల సంఖ్య తగ్గించిందని, ఆధార్, ఓటరు కార్డు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సంఖ్య కలిపి మొత్తం 4.25 కోట్ల జనాభా ఉండగా, తాజాగా విడుదల చేసిన కులగణన జాబితాలో కేవలం 3.64 కోట్లు ఉన్నట్లు పేర్కొనడంతోనే ప్రభుత్వ ద్వంద వైఖరి స్పష్టమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 80 శాతానికి పైగా బీసీలుంటే 46 శాతానికి తీసుకవచ్చారని, సుమారు 25 లక్షల మంది బీసీలను జనాభా లెక్కల నుంచి తొలగించారని ఆరోపించారు. మరో పది రోజుల్లో 3.1శాతం మిగిలిన కులగణన చేపడుతామని చెబుతున్నారని, అది సక్రమంగా నిర్వహిస్తారన్న నమ్మకం బీసీలకు లేదన్నారు. ఇప్పటికే విద్య, ఉద్యోగాల్లో తీవ్రంగా ఎంతో నష్టపోయామన్నారు. ఎస్సీ వర్గీకరణలో ఒక్క శాతం తగ్గితేనే మందకృష్ణ మాదిగ ఆందోళనకు తలొగ్గి ఇంటికి పిలిపించుకొని బుజ్జగించారని, 2కోట్లకు పైగా ఉన్న బీసీలు నష్టపోయామని ఆందోళన చేస్తుంటే పట్టించుకోవడం లేదన్నారు. తమిళనాడు మాదిరిగా బీసీల రిజర్వేషన్లు పెంచి 9వ షెడ్యూల్లోకి చేర్చి చట్టబద్ధత కల్పించాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, ఢిల్లీని బీసీల తరపున అఖిలపక్ష కమిటీని తీసుకెళ్లాలన్నారు. మరో సారి బీసీలకు అన్యాయం చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల తడాకా చూపిస్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ హిందూ బీసీలు, ముస్లిం బీసీలంటూ కులగణనలో పేర్కొనడం అవివేకమని, అది రాజ్యాంగంలో లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ల సంఘం వ్యస్థాపక అధ్యక్షులు సాదామి భూమన్న యాదవ్, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, తెలంగాణ విట్టల్, బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బి శంకర్, ఆరె కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చలపతి రావు, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పి.వాసు, బత్తుల సిద్దేశ్వర్, బేరి రాంచందర్ యాదవ్, మున్నూరు కాపు సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్వీ మహేందర్, నాయకులు పెరుక రమేశ్ పటేల్, జె. వెంకటేశ్వర్ రావు, వేల్పురి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న కొండా దేవయ్య పటేల్, గుజ్జసత్యం,మహేందర్ తదితరులు

ఎసిపి శ్రీనివాస్‌ను కలిసిన నూతన ఎస్ఐ

అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త : అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు గురువారం రాజేంద్రనగర్ ఎసిపి కార్యాలయంలో ఎసిపి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ.....బాధ్యతగా విధులు నిర్వహిస్తూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులతో ఫ్రెండ్లిగా ఉండాలి అన్నారు.మంచి పని చేసి స్టేషన్ గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దుర్గానగర్‌లో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఉపాధ్యాయుల పాత్రను స్వయంగా నిర్వహిస్తూ విలక్షణమైన అనుభవాన్ని పొందారు. పిల్లలు అందరూ చక్కటి వేషధారణలో ఉపాధ్యాయులుగా మారి తమ విధులను నిర్వహించారు. ముఖ్యంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యన్. సుజాత మాట్లాడుతూ..నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రధానమైనది. ఉత్తమ పౌరులను తయారు చేయడం ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యం. ఒక ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తే, రేపటి తరానికి స్ఫూర్తి కలుగుతుంది," అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశా

-భగవత్ గూడలో కార్పొరేటర్ పర్యటన

అత్తాపూర్ ఫిబ్రవరి13,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ పేర్కొన్నారు. గురువారం బుద్వేల్ భగవత్ గూడలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను కార్పొరేటర్‌కి వివరించడంతో వాటి సమస్యకు పరిష్కారం చొరవ చూపుతానని హామీ ఇచ్చారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...డివిజన్ అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శవంతంగా తీర్చుదిద్దుతున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు రాజ్‌కుమార్ రాందాస్, సూర్యప్రకాష్ రెడ్డి, శ్రీనివాస, మధు, ప్రవీణ్, బాలరెడ్డి, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: విద్యుత్‌లైన్ల నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 కేవీ ఉపకేంద్రం పరిధిలోని డానో 11కేవీ ఫీడర్‌లో ఘణాపూర్ పరిసరాల్లోని పరిశ్రమలకు ఉదయం 10 గంటల నుంచి 10:30 గంటల వరకు సాయంత్రం 4:30 నుంచి 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

ముగిసిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో గత ఆరు రోజులుగా జరుగుతున్న శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిసాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా వేణుగోపాలస్వామికి చక్రతీర్థస్నానము, ఆరగింపు, తీర్థప్రసాదగోష్ఠి తదితర పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు అంబారిపేట వంశస్థుల ఆధ్వర్యంలో స్వామి, కళ్యాణం, రథోత్సవాలను వైభవంగా జరిపారు. వేదపండితులు, ఆలయ ధర్మకర్తలు గీతాజ్ఞానయజ్ఞం, బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ ఆచార్యులతో ఉపన్యాసములు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిఘా నెత్రాలు ఏర్పాటు చేసుకోండి : ఎస్ఐ

- గ్రామాల్లో అవగాహన కల్పించిన ఎస్ఐ

బషీరాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: నేరాల నియంత్రణకు ప్రజలు తమ తమ గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని బషీరాబాద్ ఎస్ఐ శంకర్ అన్నారు. మండల పరిధిలోని మైల్వార్,మంతట్టి గ్రామాల్లో గురువారం సందర్శించి ఆయా గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సిసి కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. ఇటీవల జరిగిన వరుస దొంగతనాల పై మాట్లాడుతూ అసంఘీక కార్యకలాపాలు,దొంగతనాల నియంత్రణ సిసి కెమెరాలతోనే సాధ్యమని వాటిని ఏర్పాటు చేసుకుంటే నిరంతరం నిఘా ఉంటుందని అట్టి ప్రదేశంలో ఏం జరిగినా సులువుగా తెలుసుకోవచ్చని అన్నారు.తమ గ్రామాల్లో కెమెరాల ఏర్పాటుకు నాయకులు,వ్యాపారవేత్తలు,ఉద్యోగులు తమ వంతుగా చేయూతనందించి కెమెరాల ఏర్పాటుకు చేసుకోవాలన్నారు.

టేకుల్‌కోడ్‌లో తాగునీటి ఎద్దడి తీర్చాలంటూ

-బిందెలతో రోడ్డెక్కిన మహిళలు-ఆందోళన

కొడంగల్,ఫిబ్రవరి 13ప్రభాతవార్త కొడంగల్ మండల పరిధిలోని టేకుల్‌కోడ్‌లో తాగునీటి ఎద్దడి నెలకొంది.తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గురువారం గ్రామానికి చెందిన మహిళలు ఖాలీ బిందెలతో రోడ్డుపై ఖైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతు గత 25 రోజులుగా గ్రామంలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యపై పలుమార్లు సంభందిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు.వేసవి కాలం రాకముందే గ్రామంలో తాగునీటి సమస్య ఇలా ఉంటే ఇక వేసవి కాలంలో ఏ మేర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందోనని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామానికి తాగునీటి సమస్యతో ప్రతి నిత్యం ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహిళల ఆందోలనతో స్పందించిన అధికారులు గ్రామంలో తాగునీటి ఇబ్బందులు నెలకొన్న కాలనీల్లో తాత్కాలితంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా చేశారు.

కలలు కన్నాడు. సాకారం చేస్తున్నాడు

-నూతన ఆవిష్కరణలతో కందుకూరి విశాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః

తాను ప్రయోజకుడిని అయితే సరిపోదు..నాలాంటి వారు అందరూ ప్రయోజకులు కావాలన్నది అతని ఆశయం. తల్లితండ్రులు అహర్నిశలు కష్టపడితే తప్ప పిల్లలను చదివించలేని పరిస్థితి.. కటుంబానికి భారం కాకుండా యువతను ప్రోత్సహించడం కోసం ఎంతో కృషి జరిపాడు. ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు అండగా నిలిచాడు. అతనే విశాల్. ఇంద్రారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకొని సాఫ్ట్‌వేర్ సంస్థను స్థాపించి తోటి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాడు.

అమెరికాలో రెండు చేతులా వచ్చే సంపాదనను వదులుకొని పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు వీ అడెప్ట్ ఎనర్జీ పేరుతో సాఫ్ట్‌వేర్ సంస్థను ఏర్పాటు చేశాడు. జనహితమైన పరిశోధనలపై దృష్టిపెట్టి కొత్తకొత్త ఆలోచనలకు ప్రాణం పోస్తున్నారు. కేవలం 20ఏళ్ల వయసులోనే సొంతంగా సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించి అందరిచే శభాష్ అనిపించుకున్నాడు.కొత్తకొత్త ఐడీయాలకు పదును పెడుతూ మేకిన్ ఇండియాకు నిజరూపం ఇస్తున్నారు. కందుకూరి విశాల్‌కు యంత్రాలపై ప్రయోగాలు చేయడం అంటే ఎంతో ఆసక్తి.సామాన్యుడి జీవితంలో ఎంతో ప్రభావితం చేసే యంత్రాలు, పర్యావరణం, సోలార్, ఇంధనం రంగాల్లో అత్భుతమైన ప్రయోగాలు చేశాడు. హైడ్రాలిక్ అయిల్‌తో నడిచే కారు, పికో హైడ్రోపవర్ జనరేటర్, వాటర్ లిఫ్టింగ్, డ్యూయల్ మోడ్‌కారు, అడ్వాన్స్‌డ్ ఎయిర్‌కూలర్, ఏరో వాటర్ పంపింగ్ విండ్ వీల్ లాంటి ఆసక్తికరమైన ప్రాజెక్టులు తయారు చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు వారి ఆలోచన శక్తికి పదునుపెట్టారు. పేద ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకశక్తిని, వేధాశక్తిని వెలికి తీసేందుకు సహకరిస్తున్నారు.

విశాల్ అభిప్రాయం..

నాకు వచ్చిన, చేసిన, చేస్తున్న ప్రయోగాలలో, అవిష్కరణలలో నురుద్యోగ యువతీ, యువకులను భాగస్వాములుగా చేసుకోవడం, వారికి కూడా ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాను. ఇందుకోసమే వీ అడెప్ట్ ఎనర్జీ సంస్థను నెలకొల్పాను. నిరుపేదలకు తోచినంత సహాయం చేయాలని నిర్ణయించుకున్నాను, ఇంకా అనేక ప్రాజెక్టులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను..... కందుకూరి విశాల్

నేటి నుంచి 3 రోజులు యోగా అభ్యాసంపై శిక్షణ

సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: సైదాబాద్‌లోని ఆనంద్ మార్గ పాఠశాలలో ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు యోగా అభ్యాసం, వివిధ కార్యక్రమాలపై సదస్సు నిర్వహిస్తున్నామని ఆనంద్ మార్గ ఆశ్రమం ప్రముఖ ప్రచారక్ ఆచార్య సంపూర్ణానందస్వామి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగా అభ్యాసంపై శిక్షణ ఉంటుందని, 10 గంటల నుంచి 12 వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు కోరిక, నిర్లప్తత, వ్యక్తీకరణ, ప్రతీక, నీటి సంరక్షణ, ప్రాథమిక విధులు, ప్రభాత సంగీతం, సామాజిక కార్యక్రమాలపై ప్రసంగాలు కొనసాగుతాయని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హనుమంత్ దివ్యాన్మేసానంద, విజయ్‌సింగ్, బికష్‌పటేల్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి

నేడు అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శనలు

సైఫాబాద్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ రిజర్వేషన్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా దళితులు అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శనలు చేపట్టాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు, గౌరవ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ జాబితాలోని 57 కులాలకు రిజర్వేషన్ అవకాశాలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మేజారిటి దళిత కులాలకు అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. వర్గీకరణలో మాలలను తక్కువగా చూపించి కేవలం 5 శాతం మాత్రమే కేటాయించి మాలలకు తీవ్రంగా అన్యాయం చేశారని, జరిగిన అన్యాయంపైన, కోల్పోయిన రిజర్వేషన్ హక్కలపైన పెద్ద ఎత్తున పోర

పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చు : ఎమ్మెల్యే తలసాని

బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన వర్షితను అభినందిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: పట్టుదలతో కృషి చేస్తే ఎంతటి విజయాన్ని సాధించవచ్చని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బన్సీలాల్‌పేట్‌కు చెందిన ఎస్.పరమేశ్ కుమార్తె, వర్షిత రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా గురువారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తలసానికి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జగద్గిరి గుట్టలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతున్న వర్షిత ఈ నెల 11న లాలాపేట్‌లోని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గోడల్ మెడల్ సాధించిందన్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో ప్రథమ స్థానంలో గెలువాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ బిఆర్ఎస్ నాయకులు వెంకటేశన్‌రాజు, కుమార్ యాదవ్, దేశపాక శ్రీనివాస్, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు సంఘ శ్రేయస్సుకు పాటుపడే సేవకులు

- కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త

ఆర్యవైశ్యులు వ్యాపారరంగంలో విజయం సాధిస్తూనే సమాజ హితానికి తమవంతు బాధ్యత వహిస్తారని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. గురువారం చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్ష, కార్యదర్శులు జూలూరు విజయ్‌కుమార్‌గుప్తా, ప్రధానకార్యదర్శి మహంకాళి ప్రభురాజ్ గుప్తాల నాయకత్వంలో సంక్షేమసంఘ ప్రతినిదులు కలిసారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వివేకానంద్ మాట్లాడుతూ సంఘటితంగా తమ హక్కుల సాధనకు కృషిచేయాలని సూచించారు. సమాజ సంక్షేమానికి నిరంతరం పనిచేస్తున్న ఆర్యవైశ్యుల సంక్షేమానికి తాను శాయశక్తులా సహాయ, సహకారాలను అందిస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షులు జూలూరు విజయ్‌కుమార్‌గుప్తా, ప్రధానకార్యదర్శి మహాంకాళి ప్రభురాజ్‌గుప్తా, ఉపాధ్యక్షులు జూలూరి వీరేందర్‌గుప్తా, గోపారపు శ్రీనివాస్‌గుప్తా, కోశాధికారి ఇల్లెందుల కృష్ణకుమార్‌గుప్తా, సలహాదారులు శివశంకర్ గుప్తా, నారాయణ ప్రసాద్‌గుప్తా, సత్యప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి ముడికిసిద్ధిరాములు గుప్తా, కార్యవర్గ సభ్యులు భద్రయ్య గుప్తా, రాజయ్యగుప్తా, శ్యామల రాజుగుప్తా, నాంపల్లి విజయ్ కుమార్ గుప్తా, ఎర్రం రమేశ్‌గుప్తా, శ్రీరాములు రమేశ్‌గుప్తా, గోపారపు మురళీధర్‌గుప్తా పాల్గొన్నారు.

బాల్యదశనుండే సృజనాత్మకతను ప్రోత్సహించాలి

- చైర్మన్ టివిఆర్ కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త

బాలబాలికలలో దాగిఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించేవిధంగా విద్యావిధానం ఉండాలని బచ్‌పన్ విద్యాసంస్థల చైర్మెన్ టివిఆర్ కోటిరెడ్డి సూచించారు. చింతల్ వెంకటేశ్వరనగర్‌లోగల బచ్‌పన్ ప్లేస్కూల్ ప్రారంభమై 20 వసంతాలు పూర్తిచేసుకుని 21వ వసంతంలోకి చేరిన సందర్భంగా పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలను ప్రీప్రైమరీ ఉపాధ్యాయ బృందం , తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. ఈసందర్భంగా బచ్‌పన్‌ప్లే స్కూల్స్ చైర్మెన్ టివిఆర్ కోటిరెడ్డి మాట్లాడుతూ ఆటలు, పాటతో విద్యాబ్యాసాన్ని విద్యార్థులు తమ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేవిధంగా బచ్‌పన్‌ప్లేస్కూల్ ప్రత్యేక కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తుందన్నారు. విద్యతోపాటు చిన్నారుల అభిరుచి, ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించాలన్నదే తమ పాఠశాలల లక్ష్యమన్నారు. చిన్నారుల్లో దాగివున్న జిజ్ఞాసను పెంచడం వల్ల భావిభారత పౌరులుగా ఎంతో ఉన్నతికి ఎదుగుతారనేదే లక్ష్యమన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ,దేశభక్తి నృత్యాలు, ఆటలు, పాటలతో ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారులతో కలిసి చైర్మెన్ టివిఆర్ కోటిరెడ్డి కేక్‌కట్‌చేశారు.

పేద రెడ్డి బిడ్డల విద్యాభివృద్ధికి చేయూతనిస్తాం : ఉపేంద్రనాథ్‌రెడ్డి

పదో తరగతి చదువుతున్న పేద రెడ్డి విద్యార్థినికి రూ.25.వేల ఆర్థిక సహాయం చేస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు.

నార్సింగి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పేద రెడ్డి బిడ్డల విద్యాభివృద్ధికి మావంతు చేయూతను అందిస్తున్నామని మణికొండ రెడ్డి సంఘం ఫౌండేషన్ సభ్యులు బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో యూనిసెంట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న సిరిపూర్ణి చదువుల కోసం రూ.25.వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం ప్రతినిధులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, సుభాష్‌చంద్రారెడ్డిలు మాట్లాడుతూ రెడ్డి కులంలో చాలా మంది నిరుపేదలు ఉన్నారని, వీరిని ప్రభుత్వాలు గుర్తించి, ఆర్థిక స్థితిగతులను బట్టి విద్యా, ఉద్యోగ, ఉపాధిలలో అవకాశాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రతిభకు కొదువలేకున్నా, రిజర్వేషన్ల కారణంగా చాలా మంది రెడ్డి బిడ్డలు ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, రెడ్డి కుల సంఘాల ప్రతినిధులు పేద రెడ్డిల బిడ్డల విద్యాభివృద్ధికి సహకారం అందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామ సుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రాధా, సైదిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పాప తల్లి దేవిప్రియ పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న రేవంత్‌రెడ్డి

: మాజీ ఎంపి వి.హనుమంతరావు

క్రికెట్ కిట్‌లను ప్రదానం చేస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు, చిత్రంలో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి అనంతరం క్రికెట్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ సిటీగా తీర్చిదిద్దాలని సిఎం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకనుగుణంగా ఆయా క్రీడల పట్ల విద్యార్థులకు, యువతకు అవగాహన, ప్రోత్సహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుండి తీసుకున్న భూమికి పరిహారం తక్షణమే చెల్లించాలి

-భూమిని కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి

-రైతు భీమా వయస్సు 58 నుండి 65కు పెంచాలి

-సోషలిస్ట్ పార్టీ (ఇండియా)తెలంగాణ, భూనిర్వాసితుల సంఘం నేతల డిమాండ్

ధర్నాలో నినాదాలు చేస్తున్న సోషలిస్ట్ పార్టీ (ఇండియా)తెలంగాణ, భూనిర్వాసితుల సంఘం నాయకులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: వివిధ ప్రాజెక్టుల కోసం రైతుల నుండి ప్రభుత్వాలు సేకరించిన భూమికి తక్షణమే పరిహారం చెల్లించాలని సోషలిస్ట్ పార్టీ (ఇండియా) తెలంగాణ అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి, భూనిర్వాసితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీరటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో రైతులకు, భూనిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి వారు మాట్లాడుతూ 2018 నుండి 2024 వందలాది మంది రైతుల నుండి వివిధ ప్రాజెక్టుల కోసం, కంపెనీల కోసం మూడు వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించారు కానీ ఇప్పటి వరకు వారికి పరిహారం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిని కోల్పోయిన రైతులు ఎన్ని ధర్నాలు, దీక్షలు చేసినా గత ప్రభుత్వం న్యాయం చేయలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ప్రభుత్వ భూసేకరణలో భూమిని కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు కావల్సిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, రైతు భీమా వయసు 58 నుండి 65కు పెంచాలని, రైతు బంధు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సోషలిస్ట్ పార్టీ తెలంగాణ నాయకులు రమేష్‌నాయుడు, రెడ్డయ్య, బాలయ్య, భూనిర్వాసితుల సంఘం ప్రధాన కార్యదర్శి పంతులు అనంతం మరియు భూనిర్వాసితులు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

స్వామి వివేకానంద పర్యటన సనాతన ధర్మచరిత్రలో మైలురాయి : గవర్నర్ విష్ణుదేవ్ వర్మ

మహబూబ్ కళాశాలలో గవర్నర్ విష్ణుదేవ్ వర్మను సత్కరిస్తున్న సొసైటీ చైర్మన్ పి.ఎల్.శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

స్వామి వివేకానంద హైదరాబాద్ పర్యటన సనాతన ధర్మచరిత్రలో రామకృష్ణ మిషన్ చరిత్రలో మైలు రాయిగా నిలుస్తుందని విష్ణుదేవ్ వర్మ తెలిపారు. స్వామి వివేకానంద 1893 ఫిబ్రవరి 3న స్వామి వివేకానంద తొలి సారిగా సికింద్రాబాద్ మహబూబ్ కళాశాల ప్రాంగణంలో బహిరంగ సభను నిర్వహించారని గుర్తు చేశారు. మహబూబ్ కాలేజ్‌లో వివేకానంద దివస్ సందర్భంగా గురువారం మహబూబ్ కళాశాల ఎగ్జిబిషన్ సొసైటీ,రామకృష్ణ మఠం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆమెరికా చికాగోలో జరిగిన విశ్వమత సభలో స్వామ వివేకానంద ప్రసంగానికి నాంది మహబూబ్ కాలేజీలో చేసిన ప్రసంగమన్నారు. ఇనుప కండలు,ఉక్కు నరాలు, వజ్రసంకల్పం కలిగిన యువ భారత్‌ను విశ్వగురువుగా చేయాలన్నారు. బోల్‌టన్ స్కూల్ చైర్మన్ రవింద్రనాథ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌కు వివేకానంద పేరు పెట్టాలని, ఆ చౌరస్తాలో వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ కళాశాల విద్యా సంస్థల సొసైటీ చైర్మన్ పి.ఎల్. శ్రీ నివాస్, సొసైటీ సభ్యులు, రామకృష్ణ మఠం స్వాములు, వాలెంటీర్లు,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతి ప్రదర్శనలు పలువురిని అలరించాయి.

మణికొండ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

- అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి కోరిన ప్రతినిధులు

మణికొండ మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ... పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాల పక్కన రూ.45.లక్షలతో అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని 2019.లోనే శంఖుస్థాపన చేశారని, నేటికి ఆ భవనంను నిర్మించలేదన్నారు. 75.వ,గణతంత్య వేడుకల సందర్భంగా ఈ భవనంను పూర్తి చేయించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే తానీషానగర్, పుప్పాలగూడల వద్ద అంబేద్కర్ విగ్రహాల ప్రతిష్టాపనకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌ను కోరామన్నారు. పుప్పాలగూడ గ్రామం నుంచి స్మశాన వాటికకు రహదారిని నిర్మించాలని, ఆర్ఎంసి ప్లాంట్లు తొలగించాలని వినతిపత్రంలో కోరినట్లు వివరించారు. నెక్నాంపూర్‌లో ముస్లీంల స్మశాన వాటికకు స్థలాన్ని ఇచ్చేందుకు భూమిని సర్వే చేయడంలో తహసీల్దార్ ఆలస్యం చేస్తున్నారని, త్వరగా ఈ పని పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్‌ను కోరామన్నారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో బిఆర్ఎస్ నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, నరేంద్ర, అందె లక్ష్మణ్ రావ్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, శ్రీకాంత్, రామ సుబ్బారెడ్డి, సుమన్, భానుచందర్, ఆరిఫ్, సుమ నళిని పాల్గొన్నారు.

గాయకుడు పివి రమణకు ఘంటసాల గానమిత్ర బిరుదు ప్రదానం

పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి సందర్భంగా గాయకుడు పీవీ. రమణను సత్కరిస్తున్న వంశీ రామరాజు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

శోభ ఇంటర్నేషనల్ అకాడమి ఆధ్వర్యంలో గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదిక లో గానగంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ గాయకుడు గాయాక సార్వభౌమ అపర ఘంటసాలను పీ.వీ.రమణకు ఘంటసాల గాన మిత్ర బిరుదు ప్రదానోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాబ్రహ్మ, శిరోమణి వంశీరామరాజు పురస్కారాన్ని ప్రదానం చేసి ప్రసంగించారు. శోభా ఇంటర్నేషనల్ అకాడమి ఘంటసాలకు ఆయన పాడిన పాటల ద్వారా ద్వారా నివాళి అర్పించడం ప్రశంస నీయమని, అంతే గాకుండా గాయకుడు పీ.వీ.రమణ వేగేశ్న ఫౌండేషన్ దివ్యాంగుల ఆశ్రమం నిధుల కొరకు తనతో రెండుసార్లు వచ్చి అమెరికా లోని పదురాష్ట్రాల్లో తన గాన మాధుర్యాన్ని వినిపించి ప్రవాస భారతీయుల ప్రశంసలు అందుకున్న మానవతావాది అని అన్నారు. సినీ విజ్ఞాన విశారద ఎస్ వి రామారావు ప్రత్యేక అతిథిగా పాల్గొని సద్గురు ఘంటసాల మరణించి 51 వ సంవత్సరాలైన వారు పాడిన పాటలు ఇప్పటికీ ఆబాల గోపాలాన్నీ ఉర్రూత లుగుస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా గా గాయకుడు పీ.వీ.రమణను ముఖ్య అతిథి వంశీ రామరాజు ఘనంగా సత్కరించి, ఘంటసాల గానమిత్ర బిరుదు ను ప్రదానం చేశారు. ఆదే విధంగా ఘంటసాల ఇంటర్నేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు గాయకుడు పీ.వీ.రమణకు ఘంటసాల స్వర్ణ పతకం బహుకరించి సత్కరించారు.కార్యక్రమంలో గాయని గాయకులు రమాదే వి,వాణి పూర్ణిమ కళ్యాణి, శ్యామల, ఆంబాలం శ్రీ కాంత్ వీరంతా ఘంటసాల గారి మధురమైన పాటలను పాడి శ్రోతలను పరవశింప చేశారు. సంస్థ వ్యవస్థాపకురాలు శోభారాణి సుగూర్ తమ సంస్థ సంగీత కార్యక్రమాలకు మాత్రమే అంకితమైనది అన్నారు.

కెటిఆర్‌కి త్రైత సిద్ధాంత గ్రంథాలు అందజేత

పంజగుట్ట,ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):

త్రిమత ఏకైక గురువు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీ శ్వరుల దివ్య ఆశీస్సులతో హైదరాబాద్ లో గురువారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నాగర్ కర్నూల్ కమిటీ తరపున శాఖ సభ్యులు మంతటి వెంకటయ్య టి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్. ని హైదారాబాద్ నంది నగర్ లోని నివాసంలో మర్యాద పూ ర్వకంగా కలిసి ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన ప్రబోధ, సుబోధ , త్రైత సిద్ధాంత భగవద్గీత, అను 3 గ్రంథములు అందజేశారు. కే టిఆర్ మాట్లాడుతూ ... మీ గురువు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తాడిపత్రి లో ప్రబోధాశ్రమం నెలకొల్పి భగవద్గీత ప్రచారంలో అనేక మంది హిందువులు ను పాల్గొనేటట్లు చేయడం చాలా గొప్ప విష యం., ఇలాంటి గొప్ప గురు వుల వలననే సకాలంలో వర్షాలు దేవుడు కురిపిస్తున్నాడు మనం బాగున్నము అన్నారు

వివిధ రంగాల వారిని సత్కరించడం మంచి సంప్రదాయం

-మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి

పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

వివిధ రంగాలకు చెందిన వారిని సత్కరించి అభినందించడం మంచి సంప్రదాయమని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. గురువారం రాత్రి శ్రీ కమలాకర చారిటబుల్ ట్రస్ట్, కమలాకర లలిత కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో భారత కోకిల డాక్టర్ సరోజినీనాయుడు జయంతి వేడుకలను సందర్భంగా వివిధ రంగాలకు చెందిన వారికి జీవన సాఫల్య పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధినేత భారతి కమలాకర్ నిర్వహణలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ వెల్దండ నిత్యానందరావు పురస్కారాలను ప్రదానం చేసి ప్రసంగించారు. సభను మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి ప్రారంభించగా సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో రచయిత్రి డాక్టర్ టి.శ్రీలక్ష్మి, క్లబ్ అధ్యక్షురాలు కె.లలితా పరమేశ్వరి, కార్యదర్శి జి.కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేబ్రోలు శశిబాల, సాదనాల వెంకట స్వామి నాయుడు నిర్వహణలో కవిసమ్మేళనం జరిగింది. కవులు జె.వి.కుమార్ చేపూంరిన, రవీంద్రబాబు అరవ, మోటూరి నారాయణరావు, భీమ శ్రీనివాస్, ప్రభల సత్యవతి, మండపాక అరుణకుమార్, అప్పాజి శ్రీనివాస్, వేమూరి కమలాకర సుజాత, కె.లలితా పరమేశ్వరి, కృష్ణవేణి, బ్రమరాంభిక, డిఎస్‌వి.మహాలక్ష్మి, రఘువీరప్రతాప్, రంగనాథ్ తదితరులు తమ అమూల్యమైన కవితలను వినిపించారు.

పికెట్ గార్డెన్‌ను మోడల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు : సిఈఓ మధుకర్ నాయక్

పికెట్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్కులను మరింత అభివృద్ధి పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. గురువారం సికింద్రాబాద్ జూబ్లీ బస్టేషన్ మీపంలోని పికెట్ గార్డెన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు. పార్కు పక్కన ఉన్న 3 ఎకరాల ఖాళీ స్థలాన్నీ వాకింగ్ ట్రాక్, హర్టీకల్చర్‌లతో గార్డెన్‌ను సర్వాంగ సుందరంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పార్కులో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారి వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని 8 ఫీట్ల అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేశారు. విగ్రహ ఆవిష్కరణకు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జి. కిషన్ రెడ్డి,బండి సంజయ్,మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌ల చేతుల మీదుగా త్వరలో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పార్కుకు అటల్ బిహారి పార్కుగా నమకరణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ పార్కులో వాకింగ్ ట్రాక్, మోడ్రన్ టాయిలెట్స్‌వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు సన్నాహాలు జరుగుతున్నారు. జూబ్లీ బస్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సు, మెట్రోరైల్ ప్రయాణికుల సౌకర్యార్థం ప్రయాణికులకు, చట్టుప్రక్కల కాలనీ వాసులకు ఈ పార్కు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపరిండెంట్‌లు ఎం.దేవేందర్, ఏ.మహేందర్‌లు పాల్గొన్నారు.

'ప్రముఖ సప్తకళాకారుల'కు అభినందన సత్కారం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని సప్తస్వరాలకు ప్రతీకగా 'ప్రముఖ సప్తకళాకారుల'కు అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత ఎల్‌వి.చెన్నారావు, తెలంగాణ సంగీత కళాకారుల సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాసరావు వివరించారు. చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో 17న జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సంగీత నాటక అకాడమి చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల హాజరై ఇటీవల కేంద్రం ప్రభుత్వ పద్మశ్రీ పురస్కారం ప్రకటించిన సందర్భంగా బృహత్ ద్విసహస్రావధాని, అవధాన సరస్వతీ పీఠం పీఠాధిపతి బ్రహ్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మలను సత్కరించబోతున్నట్లు వివరించారు. ఇదే సభలో సప్తకళాకారులు కేంద్ర సంగీత నాటక అకాడమి పురస్కారగ్రహీత దరూరి రాఘవాచారి, హైదరాబాద్ సిస్టర్స్, ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు హరిప్రియ, ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు కళారత్న, డివి.మోహకృష్ణ, ప్రముఖ కర్ణాటక సంగీత వయోలిన్ విద్వాంసులు ద్వారం సత్యనారాయణరావు, ప్రముఖ సంగీత మృదంగ విద్వాంసులు ధూళిపాళ శ్రీరామమూర్తి, ప్రముఖ హిందుస్తానీ సంగీత క్లారినెట్ విద్వాంసులు పండిట్ షాబాద్ జానకీ రాములు తదితరులను సత్కరించబోతున్నట్లు తెలిపారు. నంది అవార్డుగ్రహీత, సంగీత దర్శకులు, గాయకుడు వినోద్‌బాబు నిర్వహణలో సంగీత విభావరి ఉంటుందన్నారు.

రేషన్ కార్డుల కోసం ఏఎస్ఓతో కొంతం దీపిక బేటీ

సివిల్ సప్లయ్ ఏ.ఎస్.ఓ.చామండేశ్వరితో సమావేశమైన కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: దారిద్ర రేఖకు దిగువనున్న అర్హులైన నిరుపేదలకు వెంటనే తెల్లరేషన్ కార్డులు జారీ చేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సికింద్రాబాద్ 9వ సర్కిల్ ఏ.ఎస్.ఓ. చాముండేశ్వరికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె ఏ.ఎస్.ఓతో సమావేశమై ఫుడ్ సెక్యరిటీ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే విధి విధానాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ బిజెపి అధ్యక్షుడు జీతూ గుప్త, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

అవినాష్ కామర్స్ కాలేజ్ యాజమాన్యం పై పోలీస్ కమిషనర్ కు పిర్యాదు

పంజగుట్ట, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):

అవినాష్ కాలేజ్ ల పై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పిర్యాదు చేసారు, నిబంధనలకు విరుద్ధంగా కాలేజ్ నడుపుతూ, విద్యార్థుల, తల్లిదండ్రులపై, ప్రయివేటు సైన్యంను (బౌన్సర్స్)ను ఏర్పాటు చేసుకొని దౌర్జనానికి దిగుతున్నారు, ఆర్థిక ఇబ్బందుల వలన ఫీజు కట్టని విద్యార్థులను ఇంటర్నల్ ఎక్సమ్స్ రాయనివ్వకుండా ఫీజులను కట్టడానికి ఏమాత్రం సమయం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు, అదేకాకుండా తల్లిదండ్రులను మీ పిల్లల భవిష్యత్ మా చేతుల్ల ఉంది జాగ్రత్త అని బెదిరింపులకు దిగుతున్నారు, సమస్యను పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ హైదరాబాద్ గారికి పిర్యాదు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం,గణపతి బిక్కు మహరాజ్, ఆజాద్ స

సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులలో మనోవికాశం పెంపొందుతుంది : శ్రీకాంత్ రెడ్డి

సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

వనస్థలిపురం. ఫిబ్రవరి.13.ప్రభాతవార్త : సాంస్కృతిక ప్రదర్శనక ద్వారా విద్యార్థుల లో చదువు తో పాటు ఉల్లాసంగా, ఉత్సహాంగా ఉంటారని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ బచ్చాన్ అకాడమిక్ రీజనల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్‌లోని వనస్థలి హిల్స్‌లో గల బాచ్చాన్ అకాడమిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను రిథిమ్స్ ఆఫ్ జాయ్ పేరిట హరిహర కళా భవనంలో నిర్వహిం చారు. ఈ వేడుకల్లో రీజినల్ డైరెక్టర్స్ శ్రీకాంత్ రెడ్డి,కె. రూపారెడ్డి,కె.కౌశిక్ రెడ్డిలు జ్యోతి ప్రజ్వలన తో కార్యాక్రమాన్ని ప్రారంభిచారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు విద్యతో పాటు సాంస్కృతిక రంగాలలో రాణించినపుడే అనుకున్నది సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. కల్పవల్లి, విద్యార్థు లు, తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత్ నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజిగిరి ఫిబ్రవరి13,ప్రభాతవార్త : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలని వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు మరియు మంచినీరు లో ప్రేజర్ వస్తుందని పరిష్కరిం చాలని కోరారు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సత్యమూర్తి,సత్యనారాయణ,సంపత్ రావు,కిషోర్, బ్రమ్మ య్య,రాము,హరికిషన్,దుర్గ దాస్ గౌడ్,రామకృష్ణ,రత్నబుషం రావు,గోపి,వెంకట సుబ్బయ్య,వసంత్ కుమార్ పాల్గొన్నారు

ఆలయం ముందు సిమెంట్ దిమ్మెను కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : ఆలయాల ప్రతినిధులు

సిమెంట్ దిమ్మెను కూల్చిన ప్రదేశంలో వివిధ ఆలయాల ప్రతినిధులు.

వనస్థలిపురం. ఫిబ్రవరి.13.ప్రభాతవార్త : వనస్థలిపురం, సచివా లయ నగర్ లో గల శ్రీ పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు రేకుల షెడ్డు నిర్మాణం కోసం నిర్మించిన సిమెం టు దిమ్మెలను జి.ఎచ్.ఎం. సి. టౌన్ ప్లానింగ్ అధికారులు గురువారం కూల్చివేశారు.సచివాలయ నగర్ సంక్షేమ సంఘం నాయకులు కూర్మా రావు,హనుమంతరావు లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రోడ్డు పై నిర్మించిన సిమెంటు దిమ్మెలను కూల్చివేసినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న ఆలయ చైర్మన్ కె.లక్ష్మయ్య, పాలక మండలి సభ్యుల తో పాటు విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు యాదగిరి రావు,గణేష్ నాయు డు లు ఆలయం వద్దకు చేరుకుని జరిగిన విషయాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎండ తగలకుండా ,ఎవరికీ ఇబ్బంది లేకుండా ఆలయం ముందు రేకుల షెడ్డు నిర్మాణానికి సిమెంట్ దిమ్మెలను నిర్మించామన్నారు. ఆలయ వీధిలో ఎవరు అడ్డు చెప్పలేదన్నారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కావాలనే జి.ఎచ్. ఎమ్.సి.అధికారుల కు పిర్యాదు చేసి కూల్చి వేయించడం ఎంత వరకు సమంజసమ న్నారు. రోడ్లను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు కాలనిలో చాలవు న్నాయని,వాటిని వదలి ,భక్తుల కోసం నిర్మిస్తున్న షెడ్డును అడ్డుకోవడం మంచిదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బి.వి. పాపా రావు,అనూప్ కుమార్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవలాల్ జయంతి ఉత్సవాలకు చిలుక విరాళం

విరాళాన్ని అందజేస్తున్న చిలుక ఉపేందర్ రెడ్డి

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 268వ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర కాంగ్రెస్ ఎక్కడో చిలుక ఉపేందర్రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఉత్సవాలలో భాగంగా అన్న ప్రసాద వితరణ కోసం గురువారం వాసవి కాలనీలోని తన నివాసంలో విరాళాన్ని అందజేసినట్లు ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ డాక్యార్ నాయక్, శ్రీ సేవాలాల్ మహ రాజ్ దండి మేరమ్మ, దేవాలయ చైర్మన్ నరసింహ, శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం డైరెక్టర్ రాజు నాయక్, నరసింహ, బాలు నాయక్, ప్రేమ్ నాయక్, కృష్ణ నాయక్, భాస్కర్, శంకర్, రాజు తార్యి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంపై నుంచి పడి వ్యక్తి మృతి

హయత్‌నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కుషాయిగూడ సమీపం లోని నాగారం ఐపీడబ్ల్యూఎస్ కాలనీకి చెందిన సత్తిపాటి శివాజి (26) వస్త్ర వ్యాపారి. ఈనెల 12న రాత్రి 7.10 గంటల సమ యంలో అతను ద్విచక్ర వాహనంపై హయత్‌నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వైపు వెళ్తుండగా ఎ1 బేకరీ ఎదురుగా ఫ్లైఓవర్ మీద స్కూటీ అదుపుతప్పి కిందపడింది. ప్రమాదంలో తీ వ్రంగా గాయపడిన శివాజీని 108 సిబ్బంది చికిత్సనిమిత్తం వనస్థలిపు రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా... పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతిచెందినట్లు దృవీకరించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక విక్రయించే చిరు వ్యాపారుల జోలికి వెళ్లొద్దు : మధు యాష్కీ గౌడ్

-రాచకొండ కమిషనర్‌తో మాట్లాడిన మధుయాష్కీ

-వెంటనే స్పందించిన సీపీ..చిరు వ్యాపారులను ఇబ్బందులు పెట్టొద్దని అధికారులకు ఆదేశాలు జారీ

మధుయాష్కీకి వినతి పత్రం అందజేస్తున్న ఇసుక వ్యాపారులు.

వనస్థలిపురం. ఫిబ్రవరి.13.ప్రభాతవార్త. ఇసుక కుప్పలు (డంపులు) ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతు న్న ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలకు చెందిన చిరు వ్యాపారస్తులు గురు వారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ని కలిశారు. కాలేశ్వరం నుంచి పెద్ద లారీ లలో వచ్చే ఇసుకను కొనుక్కొని.. రిటైల్‌గా విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నామని వారు పేర్కొన్నారు. కానీ కొన్ని రోజులుగా ఇసుక డంపులపై ఎస్ఓటీ పోలీసులు దాడులు చేస్తూ, కేసులు పెడుతున్నారని.. తమ సమస్య పరిష్కరించాలని వేడుకున్నారు. స్పందించిన మధు యాష్కీ రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు కి ఫోన్ చేసి మాట్లాడారు. లారీలలో నుంచి కొనుక్కొని చిల్లర గా విక్రయించుకునే చిరు వ్యాపా రస్తులను ఇబ్బందులు పెట్ట వద్దని సూచించారు. అక్రమంగా రవాణా చేసేవారిని కాకుం డా.. చిరు వ్యాపారులను ఇబ్బందు పెట్టడం తగదన్నారు. కమిషనర్ గారు కూడా అక్రమంగా లారీలలో తరలించే వాటిపై మాత్రమే చర్యలు తీసుకుంటున్నామని.. చిరు వ్యా పారస్తుల ను ఇబ్బందులు పెట్టమని వివరించారు. ఈ క్రమంలో వేగంగా స్పందించిన రాచకొండ కమిషనర్ గారు.. తమ కిందిస్థాయి అధికారు లు అందరికీ వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఇసుక కుప్పలు పెట్టుకొని విక్రయించుకునే వారిని ఇబ్బందులకు గురి చేయవద్దనీ అధి కారులకు సూచిం చారు. వేగంగా సమస్య పరిష్కారం కావడంతో చిరు వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాచ కొండ సిపి వెంటనే స్పందించి కింది స్థాయి అధికారులం దరికీ తగిన ఆదేశాలు ఇవ్వడంపై మధుయాష్కి సీపీకి ధన్యవాదాలు తెలిపారు. కాగా ఇదే విషయంపై ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ గారితో, ఎస్ఓటి పోలీ సులతో, జిల్లా మైనింగ్ అధికారులతోనూ మధుయాష్కి మాట్లాడా రు. ఇసుక విక్రయించుకునే చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయ కూడదని సూచించారు. తమ సమస్యపై వెంటనే స్పందించి ఉన్నతాధికాలతో మాట్లాడి సమస్య పరిష్కరించినందుకు ఇసుక వ్యాపారులంతా మధుయాష్కీ గారికి ధన్యవాదాలు తెలిపారు. తమకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండాలని కోరారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని మధు యాష్కీ పేర్కొన్నారు.

యునాని వైద్యం అభివృద్ధికి కృషి : చైర్మన్ తాహిర్ బిన్ హందాన్

సమావేశంలో ప్రసంగిస్తున్న ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్

మలక్ పేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం లో యూనాని వైద్యం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ పేర్కొన్నారు. ప్రపంచ యునాని దినోత్సవాన్ని పురస్కరిం చుకుని రహబర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ మలక్ పేట లోని డాన్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాదాపు 1000 సంవత్సరాల నుంచి భారత దేశంలో యునాని వైద్యం కొనసాగు తుందని, అలాగే ప్రాచీన వైద్య విధానంలో ధనికుల కంటే నిరుపేదల కే చికిత్సను అందిస్తూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించిం ద న్నారు. జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనూ యునాని దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణం అన్నా రు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం యునాని వైద్యం అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రం లోనే అత్యధిక జనాభా గల హైదరా బాద్ నగరంలో మరిన్ని యునాని చికిత్స కేంద్రాల స్థాపనకు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1200 మంది ముస్లింలు వైద్య కోర్సుల్లో అడ్మిషన్లు పొందగా, అందులో 760 మం ది విద్యార్థినులు ఎంపికయ్యారన్నారు. ముస్లిం మైనారిటీలు విద్యా, వైద్యం, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ఉర్దూ భా షాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు. 40 మంది ఉర్దూ ఉపాధ్యా యులను ఎంపిక చేసి డాన్ హై స్కూల్లో ఉర్దూ శిక్షణ ఇప్పించేందుకు ఆయన అంగీకరించారు. ఇందులో శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఉర్దూ భాష ప్రథమ బోధన భాషగా ఉన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్ లకు కేటాయిం చేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నిజామియా కళాశాల ప్రొఫె సర్ హెచ్ఓడి డాక్టర్ అహస్సాన్ ఫారూఖీ, యునాని డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఫజల్ అహ్మద్, డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రహ్మాన్ ఖుర్రం తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న చిరంజీవిలు, సత్యం

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: తెలంగాణ పోరాటయోధుడు, మాజీమంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి కులం వారికే కాదు రాష్ట్ర బీసీ బహుజనులందరికీ బాపూజీ అని మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పేర్కొన్నారు. తెలంగాణ బీసీ కులాల సమన్వ య వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురా మ్ నేత ఆధ్వర్యంలో కొత్తపేటలో నిర్వహించిన ఆత్మగౌరవ నినాదం సభలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, పలువురు ప్రముఖులతో కలిసి చిరంజీవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ తొలి దశ ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, మలిదశ తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొని యువకులకు ఆదర్శంగా నిలిచిన గొప్ప స్వా తంత్ర సమరయోధుడు అన్నారు. బీసీలంతా ఏకం కావాలని రాజ్యాది కారం చేపట్టాలని బాపూజీ కల ఆన్నారు. తక్కువ జనాభా ఉన్న ఆగ్రవర్ణాల చేతిలో మనం బందీలుగా ఉన్నంతకాలం బీసీలు రాజ్యా ధికారం చేపట్టలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుస్స యాదగిరి, పిడికిలి రాజు, తడక యాదగిరి, కర్నాటి వెంక టేష్, తలాటి రమే ష్ నేత, లక్ష్మీనారాయణ, నరేందర్, రాజు, మణి కంఠ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ స్మశానవాటిక భూమి నుండి ఏ కుల సంఘానికి స్థలం కేటాయించవద్దు

-ఎమ్మార్వోకు గ్రామస్తుల వినతి

బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరాదేవికి బడంగ్‌పేట్ ప్రజల తరపున వినతి పత్రం ఇస్తున్న సూర్ణంటి అర్జున్, భీమిడి జంగారెడ్డి, బంగారు ప్రభాకర్ తదితరులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొ రేషన్‌లోనున్న బడంగ్‌పేట్ గ్రామ సర్వే నెంబర్ 110లో స్మశానవాటికకు సంబంధిం చిన భూమిలో ఎలాంటి కుల సంఘాలకు స్థలాలు కేటాయించవద్దని మండల తహ సీల్దార్‌ను గ్రామ ప్రజలు కోరారు. బుధవారం బడంగ్‌పేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జు న్, మాజీ వార్డు సభ్యులు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకులు భీమిడి జంగారెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, గౌర శ్రీనివాస్, బంగారు ప్రభాకర్ తదితరులు గ్రామ ప్రజల తరపున ఎమ్మార్వో ఇందిరా దేవిని కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడంగ్‌పేట్ గ్రామ శివార్లలోని సర్వే నెంబర్ 110లో 6.23 ఎకరాల భూమి ని దాదాపు 35 సంవత్సరాల క్రితమే గ్రామ పెద్దలు అప్పటి గ్రామ పంచాయతీ తీర్మాణం తో గ్రామ ప్రజల కోసం స్మశానవాటిక నిమి త్తంకేటాయించడం జరిగిందని ఎమ్మార్వోకు వివరించారు. అప్పటి నుండి గ్రామ ప్రజలు, కాలనీవాసుల్లో ఎవరైనా మృతి చెందితే సదరు స్మశానవాటికలో అంత్యక్రియలు చేస్తు న్నారని వారు తెలిపారు. బడంగ్‌పేట్ గ్రా మం అభివృద్ధి చెందడం.. అదే విధంగా గ్రా మం చుట్టూ కాలనీలు పెరిగి జనాభా విపరీ తంగా పెరగ డంతో ఈ స్మశానవాటికే ప్రధా న స్మశానవాటికగా మారిందని వారు వెల్లడిం చారు. ఈ నేపథ్యంలో సదరు స్మశాన వాటిక కు సంబంధించిన స్థలంలో ఏ కుల సంఘా నికి కూడా స్థలం కేటాయించవద్దని వారు ఎమా ర్వోను కోరారు.

గ్రామ ప్రజల వినతి మేరకు దీనిపై దృష్టి పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు గౌర సాయి సత్యనారాయణ కురుమ, గట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ఒప్పించి పన్నులు తగ్గించాలి

చల్లాకు మీర్‌పేట్ కార్పొరేషన్ కాలనీ సంఘాల వినతి

టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డిని కలిసి వినతి పత్రం ఇస్తున్న మీర్‌పేట్ కార్పొరేషన్ కాలనీ సంఘాల ఫెడరేషన్ నాయకులు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పెంచిన ఇంటి పన్నులను తగ్గించేలా చూడాలని గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కార్పొరేషన్‌లో ఇంటి పన్నుల తగ్గింపు కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రస్తుత టియుఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డిని కాలనీల సంక్షేమ సంఘాల ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు బుధవారం ఫెడరేషన్ నాయకులు నర్సింహారెడ్డిని కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2023వ సంవత్సరం జనవరిలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నివాస గృహాల ఇంటి పన్నులు విపరీతంగా పెంచడంతో ప్రజలకు ఆర్థిక భారం అయ్యిందని తెలిపారు. అప్పట్లో కాంగ్రెస్ నేతగా ప్రజల పక్షాన నిలబడి ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేసిన సంగతిని వారు చల్లాకు గుర్తు చేశారు. ఫెడరేషన్ కూడా అధికారుల కు, ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వారు వెల్లడించారు. ఫలితంగా అప్పట్లో కొంత వరకు ఇంటి పన్నులను తగ్గించి మిగతా ఇళ్ళకు పెంచడం మానుకున్నారని వారు తెలిపారు. అయితే ఈ సంవత్సరం 2025 జనవరి నెలలో ఇంటి పన్ నులను ఐదారు రెట్లు పెంచి ప్రజలను చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. తాజాగా పెరిగిన ఇంటి పన్నులు హైదరాబాద్ జిహెచ్ఎంసి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో కంటే ఎక్కువగా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం అవుతున్నదని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పందించి ఇక్కడి ప్రజలకు ఊరట కలిగించే విధంగా ఇంటి పన్నుల ను తగ్గించేలా ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నాలు చేయాలని వారు ముక్తకంఠంతో చల్లా నర్సింహారెడ్డిని కోరారు. ఈ కార్యరకమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహారెడ్డి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

స్మశానవాటికలో మౌలిక సదుపాయాలు : బన్నాల గీత

చిలుకానగర్ మైనార్టీ స్మశానవాటికలో పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజ న్‌లోని మైనార్టీ స్మశానవాటికలో మౌళిక సదుపాయా లు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని కార్పొ రేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు చిలుకానగర్ డివిజన్‌లో మైనార్టీ స్మశానవాటిక కమిటి సభ్యు లు అబ్బుబాయ్, ఎం.డి.హనీఫ్, మహముద్, పెద్ద ఖాసిం తదితరు లతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ స్మశానవాటికలో పనులు పరి శీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మా ట్లాడుతూ షాబ్ ఏ భరత్ పండుగ సందర్భంగా ముస్లిం స్మశానవాటికలో సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపా రు. స్మశానవాటికలో వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, చెత్తాచెదారం తొలగించి సర్వంగా సుం దరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మైనార్టీ సోదరులకు ప్రభుత్వం నుంచి తగు సహకారం అంది స్తామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి,కె.జగన్,ఎం.డి.షపీ, గౌస్, శానిటరీ సూపర్‌వైజర్ జగన్, ప్రఖ్యాత్, శ్రీరామ్ పాల్గొన్నారు.

ఉప్పల్ డిగ్రీ కళాశాలలో సంతులిత అభివృద్ధిపై సదస్సు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై జరిగిన సంతులిత అభివృద్ధి సదస్సులో ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్, డా.ఎస్.రాజశ్రీ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర సదస ఉస ఆధ్వర్యంలో సంతులిత అభివృద్ధిపై సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా అర్థిక శాస్త్ర సహ అచార్యులు డా.ఎన్. రాజ శ్రీ సమన్వయంలో జరిగిన సమావే శంలో ప్రిన్సిపల్ డా.కె.విజయ్ కుమార్, సామాజిక శాస్త్రాల అధ్యయ న కేంద్రం అచార్య ఎస్.ఇంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రంమలో అచార్య ఎస్.ఇంద్రకాంత్ మాట్లా డుతూ సంతులిత, అసంతులిత అభివృద్ధి, సంఘర్షణలు, సయోధ్యలు అనే అంశంపై ఉపన్యాసం చేశారు. అన్ని రంగాల్లో స్థిరమైన వృద్ధి రేటు, సుస్థిర సమ్మిళత వృద్ధి, అర్థిక స్థితిస్థాపకతను సాధించి తగిన జీవనోపాధి సాధించవచ్చని తెలిపారు. మెరుగైన వనరుల కేటాయింపు చేయగలిగితే సంతులిత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.రవిప్రసాద్, కె.గీత, పి. విజయ్‌కుమార్, జె.విశ్వనాద్‌కుమార్, పి.వెంకటేశ్వర్లు, పి.ధనలక్ష్మి, జి.శ్రీదేవి,మమత, భాగ్యలత పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం

హోమం నిర్వహిస్తున్న రమణ చక్రవర్తుల

ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: సుదర్శన హోమం కార్యక్రమం వేద బ్రాహ్మణుల మం త్రోచ్చారణ మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు. మాఘ మాసం సందర్భంగా శ్రీ లక్ష్మీ నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన సుదర్శన హోమం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం హోమంలో భాగంగా అనేక మంది భక్తులు పాల్గొని గురుమాతాశ్రీ దివ్య రమణ చక్రవర్తుల ఆశిస్సులు పొందారు. అదేవిధంగా దివ్య చక్ర చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి డైరెక్టర్ వెంకట రమణ చారి, సబ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు

రెండేళ్ళ తర్వాత కుటుంబ సభ్యుల చెంత చేరిన మతిస్థిమితం లేని యువకుడు

మతి స్థిమితం లేని అబ్రహం షాజీని తల్లికి ఇప్పగిస్తున్న గట్టు గిరి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మతి స్థిమితం కోల్పోయి దీన స్థితి లో రోడ్లపై తిరుగుతున్న ఓ అభా గ్యునికి ఆశ్రయం కల్పించి బాగోగు లు చూసిన నాదర్‌గుల్‌లోని మా తృదేవోభవ అనాధాశ్రమం వారు ఎట్టకేలకు రెండు సంవత్సరాల తర్వాత స్వంత కుటుంబ సభ్యుల కు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. రెండు సంవత్సరాల క్రితం నాంపల్లి రైల్వే స్టేషన్ పరిసరాల్లో దారుణ స్థితిలో ఉన్న ఓ మతిస్థి మితం లేని వ్యక్తిని మాతృదేవోభవ చేరదీసి ఆశ్రయం కల్పించింది. ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో సైతం చికిత్స చేయించింది. అయితే ఎట్టకేలకు ఫింగర్ ప్రింట్ సాయంతో అతని ఆధార్‌ను కనుక్కొని చిరునామాను ఆశ్రమ ప్రతినిధులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అభాగ్యుని పేరు అజి అబ్రహాం షాజీగా తెలుసుకున్నారు. సమాచారం అందివ్వడంతో కుటుంబ సభ్యులు నాదర్‌గుల్‌కు రాగా ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి సదరు అభాగ్యుడిని ఆయన కుటుంబ సభ్యులకు స్థానిక ఆదిభట్ల పోలీసుల సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా అబ్రహం కుటుంబ సభ్యులు గిరికి కృతజ్ఞతలు తెలిపారు.

యూనియన్లకు అతీతంగా సమ్మెను విజయవంతం చేయాలి

హయత్‌నగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నా ఆర్టీసీ కార్మికుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయార య్యిందని రాష్ట్ర జేఏసీ నాయకులు ఈదులు వెంకన్న అన్నారు. గురువారం హయత్‌నగర్1,2 డిపోలను సందర్శించిన జేఏసీ నాయకులు సమ్మెను గురించి కార్మికులకు వివరించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ... ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని గెజిట్ జారీ చేసి రెండేళ్లయినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరిం చడం, ఆర్టీసీలో గుర్తింపు సంఘ ఎన్నికల జరపడం వంటి వాటిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మం